నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 3
నవంబర్ 2025

బాల్య వివాహాల్లో భాగస్వాములైతే కేసులు నమోదు

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 2 (నినాదం) బాల్య వివాహాలు చేస్తే అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై చట్టరీత్య కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమ్మాయిలు 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే వరకు వారిని ఖచ్చితంగా చదివించాలని, చదువులు పూర్తి అయ్యక తనంతట తాను నిర్ణయాలు తీసుకొనే దశకు వచ్చినపుడు సంతోషంగా వివాహం జరిపించుకోవచ్చని చెప్పారు. అలాకాకుండ 18 సంవత్సరాల లోపే పెళ్ళి చేస్తే అందులో

భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బాల్య వివాహ నిషేధ చట్టం- 2006 ప్రకారంగా అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండకుండా పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరం అవుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం బాల్య వివాహానికి అనుమతినిచ్చినా, ప్రోత్సహించిన, వివాహాన్ని నిర్వహించినా, బాల్య వివాహానికి హాజరైన వారందరినీ నిందితులుగానే పరిగణింపబడతారని చెప్పారు. ఈ నేరానికి బాల్యవివాహ నిషేధ చట్టం 2006 సెక్షన్స్ 9,10,11(1), 13(10) ప్రకారం గరిష్టంగా 2 సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయని, ఇది నాన్ బెయిలబుల్ నేరమనీ ఆయన తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టడానికి చట్టం ప్రకారం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో,సబ్ కలెక్టర్, ప్రాజెక్టు స్థాయిలో సిడిపిఓ, మండల స్థాయిలో తహసిల్దార్, సెక్టార్ స్థాయిలో సూపర్వైజర్, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, బాలల వివాహ నిషేధ అధికారులు (సి.ఎం.పి.వో) గా వ్యవహరిస్తారని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిపించడానికి ప్రయత్నం చేసినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా చైల్డ్ లైన్ 1098 లేదా 100 పోలీస్ కు ఫోన్ చేసి తెలియచేయాలని సూచించారు. ఇటీవల ఘనపూర్ మండలం వెంకటంపల్లి గ్రామంలో బాల్య వివాహాన్ని అడ్డుకొని అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రుల పైన, ఫంక్షన్ హాల్ యజమాని పైన, పెళ్ళిచేయడానికి వచ్చిన పూజారి పైన సైతం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, కుల పెద్దలు, పూజారులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాలకు మద్దతు ఇవ్వవద్దని, చట్టాన్ని అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేసి ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జారె

దమ్మపేట, నవంబర్ 2(నినాదం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున తనదైన శైలిలో ఉధృతంగా ప్రచారం చేస్తున్న అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారె ఆదినారాయణ. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే దిశగా ఇంటింటికి తిరుగుతూ అలుపెరుగని ప్రచారం చేస్తున్నారు. ప్రజలను కలిసి వారిలో ఉత్సాహం నింపుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజల ఆదరణ అపార మర్యాదలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని ఎమ్మెల్యే జారె ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ కోసమే ఉన్నారని, పార్టీ అభ్యర్థి విజయం మన లక్ష్యం అని కొనియాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు అశ్వారావుపేట

నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, దమ్మపేట మండల నాయకులు మడకం రాజేష్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

చర్చిలో వెలిగిన గృహజ్యోతి.. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

నల్లబెల్లి నవంబర్ 2(నినాదం):
వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలంలో ప్రభుత్వం పేదల ఇండ్లలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. నల్లబెల్లి మండల వ్యాప్తంగా అర్హులకంటే అర్హతలేని వారికి జీరో విద్యుత్ బిల్లులు జారీ అవుతుండగా, మండల కేంద్రంలోని ఒక చర్చికి కూడా జీరో బిల్లు జారీ కావడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకం ప్రారంభమైంది. ఈ పథకం ప్రకారం ప్రతి గృహ వినియోగదారుకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ప్రభుత్వం ఈ పథకం కేవలం గృహ వినియోగదారులకే వర్తిస్తుందని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, అధికారులు సక్రమ ధృవీకరణ చేయకుండానే ధార్మిక సంస్థలకు కూడా బిల్లులు మినహాయించడం బయటపడింది. రాజకీయ విశ్లేషకులు కూడా స్పందిస్తూ,ప్రతి పథకం వెనుక ఉన్న ఉద్దేశ్యం మంచిదే. కానీ అమలులో నిర్లక్ష్యం ఉంటే ప్రజల నమ్మకాన్ని ప్రభుత్వం కోల్పోతుంది. ఇలాంటి సంఘటనలు గృహ జ్యోతి వంటి మంచి పథకాలకు మచ్చ తెస్తాయి,అని

వ్యాఖ్యానించారు. ప్రజల ఆశలు నెరవేర్చాలంటే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరం. అధికారుల నిర్లక్ష్యంతో పథకం విశ్వసనీయత దెబ్బతినకముందే సరిదిద్దకపోతే, ఈ జీరో బిల్లులు ప్రభుత్వ ప్రతిష్టకు మైనస్ మార్కులు తెచ్చే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

హైడ్రా బాధితులకు అండగా బిఆర్ఎస్

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 2 (నినాదం) :
హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, హైడ్రా తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ పేదవాళ్లను రోడ్లపాలు చేసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రగతి నగర్ లో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు కలిసి హైడ్రా బాధితుల కష్టాలను అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో కార్పొరేట్ సంస్థలను బ్లాక్మెయిల్ చేసి అక్రమంగా డబ్బులు వసూలు చేసి మిన్నకుండిపోయారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాళ్ళ ఇండ్లను కూల్చి కార్పొరేట్ సంస్థలకు అమ్ముకోవడానికి నిర్దాక్షిణంగా కూల్చి పేదల బతుకులను ఆగం చేస్తున్నారని ఆరోపించారు. హైడ్రా బాధితులకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో

పేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మధుసూదన చారి, మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎం ఎల్ ఏ వివేకానంద గౌడ్,ఎం ఎల్ సి శంబిపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు

అన్నదాతల అండగా కాంగ్రెస్.. నష్టపోయిన రైతులకు పరిహారం

నల్లబెల్లి, నవంబర్ 2 (నినాదం):
వరంగల్ జిల్లా నల్లబెల్లి ఇటీవలి మెంత తుఫాను వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొన్న పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి సారించేలా చర్యలు ప్రారంభించినట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తెలిపారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేలా ఎమ్మెల్యే మాధవ రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఎమ్మెల్యే స్వయంగా వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి, మొక్కజొన్న వరి పంటల నష్టాన్ని పరిశీలించడానికి సర్వే నిర్వహించమని ఆదేశించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు అధికారులు ఇప్పటికే నష్టపరిహారం నివేదిక సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాజకీయాలు పక్కనపెట్టి, పంట నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందించడమే మా లక్ష్యం అని తిరుపతిరెడ్డి

పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌ సింగ్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు వైనాల పవన్, నందిగామ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగిలి మోహన్, కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేసి జిఓ 12ను సవరించాలి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 2 (నినాదం) తెలంగాణ భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా నిర్వహిస్తున్న సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దుచేయాలని, ప్రవేటు ఇన్సూరెన్స్ కంపెనీ స్కీం జీవో 12 ను సవరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి రాబర్ట్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల దగ్గర హెల్త్ టెస్టుల పేరుతో రాష్ట్ర మొత్తంగా రూ.463 కోట్లు ప్రైవేటు సంస్థలు దోచుకోవడం జరిగిందని ఆయన ఆరోపించారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న రూ.346 కోట్లను ప్రైవేటు బీమా కంపెనీలకు ప్రభుత్వం అప్పజెప్పి చేతులు దులుపుకుందని, కార్మికులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 12 ను వెంటనే సవరించాలని, కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారానే భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలను అందించాలని

డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన నిర్మాణ రంగ కార్మికునికి పెన్షన్ నెలకు రూ.9 వేలు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఇవ్వాలని, ప్రతి కార్మిక కుటుంబంలో చదువుతున్న విద్యార్థులకు వెల్ఫేర్ బోర్డు స్కాలర్షిప్పు అందజేయాలని కోరారు. ప్రైవేటు బీమా కంపెనీలు అయినా క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.250 కోట్లు, ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.94 కోట్లు, ట్రైల్ బ్లేజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అక్రమంగా నిధులు బదిలీ చేశారని, కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు.

కుమ్మర యువజన విభాగం

ఆధ్వర్యంలో వన సమారాధన

దమ్మపేట, నవంబర్ 2(నినాదం): కుమ్మర యువజన విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర బంధు మిత్రులు, పిల్లలు పెద్దలు కలిసి చెట్ల నీడలో వనభోజనాలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కుమ్మర కుల పెద్దల సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు గ్రామ అధ్యక్షుడిగా మోదంపరపు సాయి, ప్రధాన కార్యదర్శిగా చక్రపు మధు, ఉపాధ్యక్షుడిగా చక్రపు బాలాజీ లను ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారిగా సోమవారపు ప్రతాప్, ట్రెజరీగా నాదెండ్ల నాగేంద్ర, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సోమవరపు నాగరాజు, కమిటీ సభ్యులుగా సోమవారపు శివ, నాదెండ్ల సాయి లత, ఊశెట్టి సాయి ప్రకాష్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు ఇందారపు నరేంద్ర, సోమవారపు సూరిబాబు, జుత్తుక రాజు, దరిపల్లి వెంకటనారాయణ, మోదంపరపు పాపారావు, మోదంపరపు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకై సిపిఐ పోరుబాట

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

జవహర్ నగర్, నవంబర్ 2 (నినాదం): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకై పోరుబాట చేపట్టాలని తద్వారా ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో సిపిఐ పార్టీ ముందుండాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పిలుపునిచ్చారు. కాప్రా మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం ఆదివారం గిరిప్రసాద్ నగర్ సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ హాజరై మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురైందని కాంగ్రెస్ హయాంలోనైనా కబ్జాల పర్వం తగ్గుతుందనుకుంటే అలాగే కొనసాగడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకై సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. డంపింగ్ యార్డ్ నుండి డంపింగ్ నీటిని నివాసాల వైపు మళ్ళించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కాప్రా మండల పరిధిలోని ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ స్పందిస్తూ ప్రజల తలలో నాలుకలై ప్రజల మధ్య ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ ,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల్ నర్సింహులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మల్లేష్, గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి స్వరూప నాయక్, లక్ష్మీనారాయణ, కోదాసు జయమ్మ, కే. కవిత, సత్యం, సాగర్, శ్యామల, లత, నాని, గంగారం, కురుమయ్య, సూర్యం, సురేందర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మతిస్థిమితం లేని మహిళా వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం సేవ

ఖమ్మం, నవంబర్ 02(నినాదం):
అసిస్థిమితం లేని మహిళా వ్యక్తిని కాపాడి వారి కుటుంబ సభ్యులకు అన్నం సేవా సభ్యులు అప్పగించారు. ఆదివారం ప్రభుత్వ మానసిక వైద్యశాల నాగపూర్, మహారాష్ట్ర రాష్ట్రంలో ఒక 60 సంవత్సరాల మతి స్థిమితం లేని మహిళ కోలుకొని తన పేరు కోటమ్మ,తన ఊరు ఏడూళ్ల బయ్యారం అని తెలుపగా, వైద్యశాల సిబ్బంది అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకు సమాచారం ఇవ్వగా, ఏడూళ్ల బయ్యారం లో ఉంటున్న మహిళ కుటుంబ సభ్యుల సమాచారం తెలుసుకొనగా సదరు మహిళ కోసం ఎన్నో చోట్ల వెతికి చనిపోయినది అనుకోని ఆశలు వదులుకుని ఇటీవల ఖర్మ కాండలు కూడా జరిపించారు. అన్నం శ్రీనివాసరావు తన సభ్యులతో ఖమ్మం నుండి నాగపూర్ కు రైలు లో వెళ్ళి నాగపూర్ ప్రభుత్వ మానసిక వైద్యశాల నుండి మహిళను తీసుకొచ్చి ఏడూళ్ల బయ్యారంలో ఉంటున్న కుమారుడు పుల్లయ్య, కుమార్తెలు ఆదిలక్ష్మి, సుభద్ర లకు అప్పగించడం జరిగింది. చనిపోయినది అనుకున్న తన తల్లినీ 10 సంవత్సరాల తరువాత చూసేసరికి కుమార్తెలు కన్నీటి పర్వమైనారు. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసరావు తో పాటు అన్నం సభ్యులు పాల్గొన్నారు.

పంచామృత రుద్రాభిషేకం,

అన్నదానం జయప్రదం చేయండి

ఖమ్మం, నవంబర్ 02(నినాదం):
శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశర స్వామి వారి ఆలయం నందు కార్తీకమాస రెండవ సోమవారం కనుక ఆలయం నందు ఉదయం 5:00గంటలకు పంచామృత రుద్రాభిషేకం, 7:00గంటల నుండి 10:30 గంటల వరకు లఘు అభిషేకాలు, అనంతరం అలంకరణ, అష్టోత్తరంతో బిళ్వార్చన కార్యక్రమలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతీ నిత్య సోమవారం అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12:30గంటలకు కలదు. సాయంత్రం 6:30గంటలకు ఆకాశ దీపోత్సవం, హరిద్ర కుంకుమాభిషేకం, అష్టోతరం నక్షత్రహారతి కార్యక్రమలు కలవు కావున భక్తులు ఆలయంనకు విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలు ఇక ఉంచాలని కమిటీ సభ్యులు తెలిపారు

పురాతన హిందూ దేవాలయం

మైసమ్మ తల్లీ గుడిని తొలగించాలని కుట్ర

వికారాబాద్, నవంబర్ 2(నినాదం): వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం, ఎన్కతల గ్రామ రెవిన్యూ లోని ఉగ్ర మైసమ్మ గుడిని తొలగించే ప్రయత్నం జరుగుతోందని అందుకు సంగిభావంగా ఆదివారం రాష్ట్ర బజరంగ్ దళ్ అధ్యక్షుడు శివరాం, బీజేపీ అగ్రనాయకులు మైసమ్మ ఆలయం వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా తెలియపరిచి హిందు సమాజానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎట్టి పరిస్థితి లో ఆలయాన్ని తొలగించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జి శివరాజ్, ప్రధాన కార్యదర్శి మాధవి, కార్యదర్శి లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాఘవేందర్, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, విజయలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పనిచేస్తాం

-డబుల్ బెడ్రూం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బి.రాములు

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 2(నినాదం) డబుల్ బెడ్రూం కాలనీలో ఏ సమస్య వచ్చినా ఉమ్మడిగా కలిసి సమస్య పరిష్కారానికి కృషి చెస్తామని డబుల్ బెడ్రూం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోలెమోని రాములు అన్నారు. ఆదివారం వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామ శివారులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కమిటీగా ఏర్పడి చర్చలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమన్వయంతో ఉంటూ ఎవరి ద్వారా అయితే సమస్యలు పరిష్కారం అవుతాయో వారి పక్షాన ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. వీధిలైట్లు లేక, చెత్తాచెదారం నిండిపోయి డబుల్ బెడ్రూం ప్రాంతమంతా దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఇప్పటికే ఆయా వార్డు కౌన్సిలర్లు స్పందించి సమస్యకు పరిష్కారం మార్గం చూపుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డిని త్వరలో కల్వబోతున్నామని, ఇక్కడ నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు డి. మాధవరావు, అధ్యక్షులుగా బోలెమోని రాములు, ఉపాధ్యక్షులుగా షకీల్, పికిలి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అయ్యప్ప, కార్యదర్శిగా టీ.రాము, కార్యవర్గ సభ్యులుగా వవీద్, గొల్ల రాజేష్, సలహాదారులుగా నరేందర్, రాంచంద్రయ్య యాదవ్, గౌస్, బాలరాజు లను కాలనీ ప్రజల సమక్షంలో ఎన్నుకున్నారు

తన ఉనికిని కాపాడుకునేందుకే మల్లయ్య యాదవ్ విమర్శలు

-కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ

కోదాడ(నినాదం): మసక బారిన తన ఉనికిని కాపాడుకునేందుకే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అసత్య ఆరోపణలు చెప్తున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ దంపతులపై విమర్శలు చేస్తూ విడుదల చేసిన ప్రెస్ నోట్ ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రతి నిరుద్యోగి స్వప్నం ఉద్యోగం సంపాదించడమేనని అన్ని అర్హతలు ఉండి కూడా హైదరాబాదు నగరంలో ఉద్యోగం దొరుకుతుందన్న ఆశ లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పట్టణాలు గ్రామీణ ప్రాంత యువత ముంగిటికే హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమం ఏర్పాటు చేసి హైదరాబాదులోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని కల్పించిన ఘనత ఉత్తంకుమార్ రెడ్డిది అని అన్నారు. దాదాపు 24 వేల మంది యువతకు కొలువులు లభించాయని గుర్తు చేశారు. అటువంటి ఉత్తమ దంపతులను విమర్శించే హక్కు మీకు లేదన్నారు. కృష్ణాజిల్లాలో 811 టిఎంసిల్లో మెజారిటీ వాటాసాధించడం కోసం ఉత్తం చేస్తున్న కృషిని గుర్తించాలని అన్నారు. ఉత్తం పద్మావతి ల మానసిక పుత్రిక సన్న బియ్యం పథకం అని ఇది తెలంగాణ ప్రభుత్వంలో పెద్ద గేమ్ చేంజర్ గా మారిందని ఈ విషయం మాజీ ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని లేకుంటే నియోజకవర్గం ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.